రోదసిలోకి తెలుగు వ్యక్తి



బ్లూ ఆరిజన్ మిషన్ ద్వారా నింగిలోకి గోపీచంద్ తోటకూర

మొదటి భారతీయ అంతరిక్ష పర్యాటకుడిగా రికార్డు

› 7


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

సోమవారం MONDAY 20.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 346 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

సోమవారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి పగలు 3-59 వరకు. నక్షత్రం: చిత్త పూర్తి. వర్జ్యం: పగలు 12-07 నుంచి పగలు 1-53 వరకు. రాహుకాలం: ఉదయం 7-20 నుంచి ఉదయం 8-58 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-30 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-14 నుంచి సాయంత్రం 4-06 వరకు. అమృతకాలం: రాత్రి 10-42 నుంచి రాత్రి 12-28 వరకు. పరశురామ ద్వాదశి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## అండమాన్‌ను తాకిన నైరుతి

31న కేరళకు రుతుపవనాలు

జూన్ తొలివారంలో రాయలసీమలోకి ప్రవేశం

ఎల్లుండి మరో అల్పపీడనం

మూడు రోజులపాటు తెలంగాణ అంతటా వానలు

› 5



## ఇరాన్ అధ్యక్షుడి హెలికాప్టర్ క్రాష్

అజర్‌బైజాన్ ప్రావిన్స్‌లోని జోల్ఫా సమీపంలో ఘటన

రైసీ వెంట విదేశాంగమంత్రి

ప్రతికూల వాతావరణంతో సహాయ చర్యలకు ఆటంకం

› 7

## బీఆర్క్ ఆలిండియా టాపర్లు మనోళ్లే

జేఈఈ మెయిన్ పేపర్ -2 ఫలితాలు విడుదల

ఎస్సీ క్యాటగిరీలో వివేక్‌జీత్ ఎస్టీ క్యాటగిరీలో రిత్విక్, ప్రభంజన్‌దాస్

› 8



## బీజేపీకి 8 సార్లు యువకుడి ఓటు!

పోలింగ్ వీడియో వైరల్

ఈసీ స్పందించాలి: అఖిలేశ్

› 7



## 'ఆపరేషన్ చీపురు'కు బీజేపీ కుట్ర

ఆప్ అగ్ర నేతల అరెస్టులు అందులో భాగమే

మోదీలో భయం: కేజ్రీవాల్

బీజేపీ ఆఫీస్‌కు ఆప్ మార్చ్ అడ్డుకొన్న పోలీసులు

› 7



## ప్రైవేటు కేంద్రాల్లోనూ డ్రైవింగ్ లైసెన్స్!

కేంద్రం కొత్త నిబంధనలు

జూన్ 1 నుంచి అమల్లోకి

› 7


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 72

Ex Farm Live Bird kg 150 | Dressed with Skin kg 249

Retail Live Bird kg 172 | Skin Less kg 284

Conditions Apply.

Issued in the interest of consumers


• వాన చినుకు.. రైతు వణుకు



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో ధాన్యం కాంటాలు వారాల తరబడి జరగడం లేదు. దీంతో కొనుగోలు కేంద్రాల్లో వడ్లు రాసులు పోసి ఉన్నాయి. ఆకాశం మేఘావృతం కావడంతో వడ్లకుప్పలపై టార్పాలిన్ కప్పుతున్న రైతులు

# సీఎం చెప్తే మాకేంటి?

- తడిసిన ధాన్యం కొనుగోలుకు ససేమిరా
- ఎండితేనే కాంటా అంటున్న అధికారులు
- ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలు బేఖాతరు
- ఎండకు ఎండి వానకు తడుస్తున్న వడ్లు

**ఇప్పటికీ కొన్న వడ్లు 30 లక్షల టన్నులే!**

హైదరాబాద్, మే 19 (నమస్తే తెలంగాణ): సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలకు కూడా విలువ లేకుండా పోయింది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ ఆయన ఇచ్చిన ఆదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా రైతుల కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయి తప్పితే తగ్గడం లేదు. ''కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసినా రైతులు ఆందోళన చెందొద్దు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశిస్తాం'' అంటూ వారం రోజుల క్రితం సీఎం రేవంత్ ప్రకటించారు. స్వయంగా సీఎం ఆదేశాలను కూడా అధికారులు బేఖాతరు చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనేది లేదని తేల్చి › 2వ పేజీలో

## వడ్లు కొనక 27 రోజులైంది..

కొనుగోలు కేంద్రంలోనే పడిగాపులు

కడుపు మండి.. ధాన్యపు రాసికి నిప్పంటించేందుకు రైతు యత్నం

**15 రోజులుగా కాంటా లేదు**

వడ్లు ఎండబోసుడుకే సరిపోతున్నది

ఏటూరునాగారం రైతు ఆవేదన › 2

## లిక్కర్ బ్రాండ్ల ప్రమోషన్

# 5వేల కోట్ల కమీషన్!

## అనధికార మద్యం పాలసీకి ప్రభుత్వ పెద్దల స్కెచ్

- ఎన్నికల తర్వాత కొన్ని ప్రముఖ బ్రాండ్లకు పాతర
- కమీషన్‌ను బట్టి కొత్త బ్రాండ్లకు తెరవనున్న గేట్లు
- రాష్ట్రంలో ఇప్పటికే మద్యం కృత్రిమ కొరత
- ఇండెంట్లు పెట్టినా మద్యం సరఫరా చేయని వైనం
- అడుగుతున్న బ్రాండ్ ఒకటి.. సరఫరా మరొకటి
- సప్లయ్‌లో ఓ మంత్రి తమ్ముడిదే కీలక పాత్ర?



*తెలంగాణలో కొత్త తరహా మద్యం దందాకు తెరలేచిందా? డిమాండ్ ఉన్న కొన్ని ప్రముఖ బ్రాండ్ల మద్యం తెలంగాణలో కూడా కనమరుగు కానుందా? ఇకపై కొందరు పెద్దలకు కమీషన్ వచ్చే బ్రాండ్ల మద్యం మాత్రమే రాష్ట్రంలో అందుబాటులో ఉంటుందా? ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానం వస్తున్నది. ఇందుకు ప్రస్తుతం తెలంగాణలో నెలకొన్న మద్యం కృత్రిమ కొరతే సాక్ష్యం అంటున్నారు.*

మన పొరుగు రాష్ట్రంలో చేసినట్టుగానే తెలంగాణలో కూడా కొన్ని కొత్త బ్రాండ్లను పరిచయం చేసేందుకు, వాటి ద్వారా భారీగా కమీషన్ పొందేందుకు కొందరు పెద్దలు అనధికారికంగా కొత్త మద్యం పాలసీని రూపొందించారని ప్రచారం జరుగుతున్నది. ఈ కొత్త తరహా మద్యం దందా ఎన్నికల ఫలితాల తర్వాతే మొదలు కానుందని విశ్వసనీయంగా తెలిసింది.

హైదరాబాద్, మే 19 (నమస్తే తెలంగాణ): జూన్ 4వ తేదీ తర్వాత తెలంగాణలో కొన్ని ప్రముఖ లిక్కర్, బీర్ బ్రాండ్లు కనుమరుగు కానున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ అనుమానాలకు బలం చేకూర్చుతూ రాష్ట్రంలో చాలా మద్యం దుకాణాల్లో ఇప్పటికే బీర్లకు సంబంధించి నోస్టాక్ బోర్డులు వెలిశాయి. గత వారం పదిరోజులుగా కొన్ని లిక్కర్ బ్రాండ్లు కూడా అందుబాటులో లేవు. దీనికంతటికీ కారణం ప్రభుత్వ పెద్దలు వ్యూహాత్మకంగా, అనధికారికంగా రచించిన కొత్త మద్యం దందానే అని పరిశీలకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మందుబాబులకు ఇష్టమైన బ్రాండ్లు మద్యం లభించడం లేదు.. ఎక్కడ చూసినా నోస్టాక్ బోర్డులు వేలాడుతున్నాయి. బీర్, బ్రాందీ, విస్కీ, రమ్, ఓడ్కా, వైన్ వంటివి తయారు చేసే ప్రముఖ బ్రాండ్లు ప్రస్తుతం మద్యం దుకాణాల్లో కనిపించడం లేదు. దీని వెనుక ప్రభుత్వ పెద్దలే ఉన్నారని విశ్వసనీయ సమాచారం. ఇలా అందుబాటులో లేని బ్రాండ్లలో కేఎఫ్‌సీ › 5వ పేజీలో

## నేడు రాష్ట్ర క్యాబినెట్ భేటీ

రుణమాఫీ, హైదరాబాద్ యూటీపై చర్చ వద్దు

షరతులతో ఎన్నికల కమిషన్ అనుమతి › 5



ఆటోడ్రైవర్ల కష్టాలను వివరిస్తున్న సైబరాబాద్ సంఘం అధ్యక్షుడు హబీబ్ తన్వీర్

# 'కిస్తీ కడ్తవా? చస్తవా?'

- ఆటోల జప్తు.. ప్రశ్నిస్తే రౌడీలతో దాడులు
- ఫ్రీ బస్సుతో గిరాకీ కోల్పోయిన డ్రైవర్లు
- ఈఎంఐల భారం.. అప్పు కట్టలేక తిప్పలు
- మా మొర వినేవారేరి? వినతులకు దిక్కేది?
- ఆత్మహత్యలకు కారణం సర్కారే: డ్రైవర్లు

**రోడ్డునపడిన ఆటోడ్రైవర్లకు ఫైనాన్స్ వేధింపులు**

ఆటో ఫైనాన్షియర్లు రౌడీషీటర్లను కిరాయికి పెట్టుకుంటున్నారు. వారిని పంపించి బెదిరించి వేధిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గిరాకీ లేదని కొన్ని రోజులు ఆలస్యమవుతుందని చెప్పినా వాళ్లు పట్టించుకోవటం లేదు. ఇష్టానుసారంగా బూతులు తిడుతున్నారు. ఇలాంటి దుస్థితి వస్తుందని ఏనాడూ అనుకోలేదు. కేసీఆర్ పాలనలో ఇలాంటి కష్టాలు లేకుండే. కాంగ్రెస్ వచ్చాక మొదటి దెబ్బ మా ఆటోడ్రైవర్లపైనే పడింది. కిస్తీల కోసం ఆటోఫైనాన్షియర్లు మమ్మల్ని చంపేస్తామంటే, ప్రభుత్వం మా ఉపాధిని దూరం చేసి చంపుతున్నది.

*- హబీబ్ హసన్ తన్వీర్, సైబరాబాద్ ఆటో యూనియన్ అధ్యక్షుడు*

› 8

# డోలాయమానం ఆర్టీసీ విలీనం

- ఊసే ఎత్తని కాంగ్రెస్ సర్కారు.. ఉద్యోగుల్లో అసహనం
- బీఆర్ఎస్ హయాంలోనే 90 శాతం పూర్తయిన ప్రక్రియ
- అధికారంలోకి వచ్చి 5 నెలలైనా పట్టింపులేని కాంగ్రెస్
- ప్రక్రియ ప్రారంభం నుంచి వందల్లో ఉద్యోగ విరమణలు
- రిటైర్మెంట్ ప్రయోజనాలు కోల్పోతున్న ఆర్టీసీ సిబ్బంది

హైదరాబాద్, మే 19 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ విలీన ప్రక్రియను మూలన పడేసింది. ఐదున్నర నెలలు దాటినా ఈ అంశంపై నోరే మెదపడం లేదు. మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం తమ సమస్యలు, ప్రయోజనాలను మాత్రం పట్టించుకోవడం లేదని ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది అసహనంతో రగిలిపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పూర్తయిన ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియను › 5వ పేజీలో


# మేయర్ కిడ్నాప్‌కు యత్నం!

- అవిశ్వాసం నెగ్గేందుకు కాంగ్రెస్ కుట్ర
- ఓఆర్ఆర్‌పై పీర్జాదిగూడ మేయర్, కార్పొరేటర్లపై గూండాలతో దాడి
- రింగురోడ్డుపై 20 కార్లతో వారిని వెంబడిస్తూ భయోత్పాతం
- గంటపాటు చేజింగ్.. ఉద్రిక్తత
- భయాందోళనలో కార్పొరేటర్లు
- కాంగ్రెస్ నాయకుల దాడి గర్హనీయం
- మాజీమంత్రి హరీశ్ మండిపాటు



*ఓ యాభై మంది మాజీ ఎమ్మెల్యే అనుచరులు.. ఒకదాని తర్వాత ఒకటి అన్నట్టు ఏకంగా ఇరవై కార్లు.. మరోవర్గానికి చెందిన ఒక కారు ఔటర్ రింగ్ రోడ్డుపై ఎక్కగానే భారీ చేజింగ్.. వారిని తరుముతూ నానాహంగామా.. ఢీకొట్టి వాహనాన్ని ఆపి కిడ్నాప్.. దాడికి తీవ్ర ప్రయత్నాలు.. ఇదేదో సినిమా క్లైమాక్స్ సీన్ కాదు.. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై జరిగిన యదార్థ ఘటన. బీఆర్ఎస్‌కు చెందిన పీర్జాదిగూడ మేయర్, కార్పొరేటర్ల కిడ్నాప్‌నకు కాంగ్రెస్ నాయకులు అడ్డదారిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం.. అసలు ఏం జరిగిందంటే..*

మేడ్చల్, మే 19: రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థలపై పట్టుకోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన మున్సిపాలిటీ, కార్పొరేషన్లను దక్కించుకునేందుకు దాడులు, కిడ్నాప్‌లకు సైతం దిగుతున్నారు. తాజాగా శనివారం సాయంత్రం హైదరాబాద్ ఔటర్ రింగురోడ్డుపై వస్తున్న పీర్జాదిగూడ మేయర్, కార్పొరేటర్ల కారును కాంగ్రెస్ సేనలు వెంబడించాయి. దాడికి, కిడ్నాప్‌నకు యత్నించి గంటపాటు నరకం చూపించారు. మేడ్చల్ నియోజకవర్గంలోని ఏడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లు 100 శాతం బీఆర్ఎస్‌కు చెందినవారే అధికారంలో › 3వ పేజీలో



భువనగిరిలో ఆదివారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో అభ్యర్థి రాకేశ్‌రెడ్డి, నేతలు

# అధికారమా? ధిక్కారమా?

## మనకు ఏదికావాలో తేల్చుకోవాలి.. మళ్లీ మళ్లీ మోసపోవద్దు:కేటీఆర్

- బ్లాక్‌మెయిలర్ కావాలా? మేధావి కావాలా?
- రేవంత్‌రెడ్డికి బాకా ఊదేటోళ్లు కావాలా? హామీలపై గల్లాపట్టి అడిగేటోళ్లు కావాలా?
- ఎవరు కావాలో పట్టభద్రులు ఆలోచించాలి
- రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే సర్కారును నిలదీస్తడు
- భువనగిరి, ఆలేరు సమావేశాల్లో కేటీఆర్
- విద్యార్థులు, నిరుద్యోగుల కోసమే 'ఎమ్మెల్సీ' గౌరవవేతనం వెచ్చిస్తా: అభ్యర్థి రాకేశ్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి, మే 19 (నమస్తే తెలంగాణ): 'రాష్ట్రంలో ఇప్పుడు కావాల్సింది అధికార స్వరం వినిపించే వాళ్లు కాదు.. గల్లాపట్టి అడిగేటోళ్లు ఉండాలె' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భువనగిరి జిల్లాలో భువనగిరి, ఆలేరులో ఆదివారం నిర్వహించిన వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల బీఆర్ఎస్ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 'రేవంత్‌రెడ్డికి బాకా ఊదేవాళ్లు కావాలా? మేధావులు కావాలా? బ్లాక్‌మెయిలర్, లాబీయింగ్ చేసి పైశాచిక ఆనందం పొందేవారు కావాలా? ప్రజాసమస్యలు పరిష్కరించేవాళ్లు కావాలా? ఆలోచించుకోవాలి'అని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని అన్నారని, ఇలాంటి తప్పుడు వ్యక్తులకు చెప్పుతో కొట్టేలా సమాధానం చెప్పాలని అన్నారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను గల్లాపట్టి నిలదీసేందుకు రాకేశ్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయకుండా › 3వ పేజీలో

# సర్కారు చేతిలో ప్రైవేటు బడి ఫీజు

- రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటుపై నిర్ణయం
- ప్రొఫెషనల్ కాలేజీల తరహాలో ఎఫ్ఆర్సీ
- అసెంబ్లీ సమావేశాల్లో ఫీజులపై చట్టం
- ప్రైవేటు స్కూళ్లను కట్టడి చేయండి: ట్రస్మా



హైదరాబాద్, మే 19 (నమస్తే తెలంగాణ): ప్రైవేట్, కార్పొరేట్ బడుల్లో అడ్డగోలు ఫీజుల దోపిడీకి అడ్డుకట్టవేసేందుకు విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల ఖరారుకు ప్రత్యేకంగా ఫీజు రెగ్యులేటరీ కమిటీని (ఎఫ్ఆర్సీ) ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజులను ఖరారు చేస్తున్నట్టుగానే ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను ఖరారు చేయనున్నది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెడతారు. ఈ బిల్లు ఆమోదం పొందగానే చట్టంగా మారుతుంది. ఆ చట్టం ఆధారంగా ఎఫ్ఆర్సీని ఏర్పాటు చేస్తారు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేకంగా చట్టం తెస్తామని విద్యాశాఖ ప్రిన్సిపల్ › 3వ పేజీలో



# బిడ్డర్ల నిర్లక్ష్యం.. 3 వేల కోట్ల భారం!

- అయినా, గడువు పెంపునకే ప్రభుత్వం మొగ్గు!
- వేలమేసిన వడ్ల తరలింపునకు 23 వరకే గడువు
- ఇప్పటి వరకు తరలించింది 20 శాతం లోపే
- 3 నెలలు సమయమివ్వాలని బిడ్డర్ల లాబీయింగ్
- 2,3 రోజుల్లో జీవో విడుదలకు రంగం సిద్ధం
- గడువు పొడిగిస్తే సివిల్ సప్లయ్‌కి భారీ నష్టం

› 2